**232** **III**

Total No. of Questions – 21
Total No. of Printed Pages – 2

Regd. No.

## Part – III
## ZOOLOGY, Paper-II
### (Telugu Version)

*Time : 3 Hours ]* *[ Max. Marks : 60*

గమనిక : ఈ క్రింద సూచనలను జాగ్రత్తగా చదవండి.

(1) విభాగము – 'A' లోని అన్ని ప్రశ్నలకు, విభాగం – 'B' లోని ఆరు ప్రశ్నలకు, విభాగం – 'C' లోని రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానములు వ్రాయవలెను.

(2) విభాగము – 'A' లోని ప్రశ్నల సంఖ్య **1** నుండి **10** వరకు "అతి స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము **5** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు **రెండు** మార్కులు. ఈ ప్రశ్నలన్నింటికి తప్పనిసరిగా ఒకేచోట అదే వరుసలో సమాధానములు వ్రాయవలెను.

(3) విభాగము – 'B' లోని ప్రశ్నల సంఖ్య **11** నుండి **18** వరకు "స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము **20** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

(4) విభాగము – 'C' లోని ప్రశ్నల సంఖ్య **19** నుండి **21** వరకు "దీర్ఘ" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము **60** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు **ఎనిమిది** మార్కులు.

(5) విభాగము – 'B' మరియు విభాగము – 'C' ల లోని ప్రశ్నలకు అవసరమైన చోట పటములు గీసి, భాగములు పేర్కొనవలెను.

**విభాగము – A** **10 × 2 = 20**

**సూచన : ఈ క్రింది అన్ని ప్రశ్నలకు 5 పంక్తులలో సమాధానములు వ్రాయండి.**

1. మానవుడి లోని వివిధ రకాల లాలాజల గ్రంథులను పేర్కొని అవి నోటిలో ఏ ప్రాంతాల్లో ఉన్నాయో తెలపండి.
2. హార్దిక వలయం, హార్దిక వెలవరింతను నిర్వచించండి.
3. రెండు కపాల సూదనాల పేర్లు తెలిపి, అవి ఉండే ప్రదేశాలను పేర్కొనండి.



collegedunia.com
India's largest Student Review Platform

4. ఆర్బోర్‌విటే గురించి మీరు తెలుసుకొన్న దేమిటి ?

5. డయాబెటిస్ ఇన్‌సిపిడస్, డయాబెటిస్ మెల్లిటస్‌ల మధ్యగల భేదాన్ని వివరించండి.

6. ఏవైనా నాలుగు ఏక కేంద్రక ఫాగోసైట్‌ల (భక్షక కణాల) పేర్లు రాయండి.

7. అండోత్సర్గం తరువాత పగిలిన పుటికలో సంచితమై ఉన్న పసుపు కణాల ముద్దను ఏమంటారు ? అది స్రవించే హార్మోన్ ఏది ? దాని విధి ఏమిటి ?

8. ఉల్బద్రవ పరీక్ష (ఆమ్నియోసెంటిసిస్) అంటే ఏమిటి ? ఉల్బద్రవ పరీక్ష ద్వారా కనుక్కొనే రెండు అపక్రమాల పేర్లను పేర్కొనండి.

9. ఎపికల్చర్ అంటే ఏమిటి ?

10. గార్డియన్ ఏంజెల్ ఆఫ్ సెల్ జీనోమ్ అని దేన్ని సాధారణంగా పిలుస్తారు ?

## విభాగము – B

**6 × 4 = 24**

**సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు 20 పంక్తులలో సమాధానములు వ్రాయుము.**

11. దంతం నిలువుకోత పటం గీసి, భాగాలు గుర్తించండి.

12. శ్వాస వ్యవస్థ రుగ్మతలను వివరించండి.

13. మానవుడి పర్శుకలపై లఘుటీక రాయండి.

14. B కణాల గురించి లఘుటీక రాయండి.

15. మానవులలో లింగ నిర్ధారణ ఏ విధంగా జరుగుతుంది ?

16. (a) జీవ జన్యు సిద్ధాంతాన్ని (పునరావృత సిద్ధాంతాన్ని) నిర్వచించి, దానికి ఒక ఉదాహరణను పేర్కొనండి.
    (b) అటావిజమ్‌ను ఉదాహరణతో నిర్వచించండి.

17. నియో డార్వినిజం గురించి లఘుటీక వ్రాయండి.

18. ఏవియన్ ఫ్లూ గురించి సంక్షిప్తంగా చర్చించండి.

## విభాగము – C

**2 × 8 = 16**

**సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానములను 60 పంక్తులలో వ్రాయుము.**

19. మూత్రం ఏర్పడే విధానాన్ని వివరించండి.

20. పటం సహాయంతో మానవ పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థను వివరించండి.

21. బహుళయుగ్మ వికల్పాలు అంటే ఏమిటి ? వీటి అనువంశికతను ABO రక్త గ్రూపుల ఆధారంగా వివరించండి.



collegedunia
India's largest Student Review Platform